సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370
# మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం
TELANAGANA సంపుటి 7 సంచిక 222

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

శుక్రవారం | 24 ఏప్రిల్ | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



# జైశ్రీరామ్....

# బండి సంజయ్ ప్రభంజనం



- తెలంగాణలో కమల విస్ఫోటనం.. బండి సంజయ్ ప్రభంజనం!
- కేసీఆర్ సర్కార్‌కు ఎంపీగా చుక్కలు చూపించిన వైనం
- ఇప్పుడు కేంద్రమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా ధ్వజం
- ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించే దూకుడు నైజం
- ఇతర పార్టీల్లోని కీలక నేతలకు గాలం
- తొలినుంచీ ప్రజా సమస్యలపై సమరశంఖం
- ప్రజా సంగ్రామ యాత్రతో ప్రజల్లోకి పయనం
- కార్యకర్తలతో విడదీయరాని అనుబంధం
- గులాబీ కోటలో కాషాయ జెండా పాతిన ధైర్యం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనల వర్షం
- భాగ్యనగరంలో బీజేపీ సత్తా చూపడంలో బండి కీలకం
- బండి హయాంలో హైద్రాబాద్‌లో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశం
- అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకోవడంతో క్యాడర్‌లో నైరాశ్యం
- సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రివర్గంలోకి ప్రవేశం
- కరీంనగర్ కార్పోరేషన్‌పై కమలం వికసించడంలో బండి వ్యూహం

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో బండి సంజయ్ కుమార్ ప్రభంజనంతో కమల విస్ఫోటనం నమోదయ్యింది. బీజేపీ నుంచి లోక్ సభ సభ్యుడిగా ఉంటూనే అప్పటి భారత రాష్ట్ర సమితి పార్టీకీ, ఆ పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వానికీ కూడా చుక్కలు చూపించిన చరిత్ర బండి సంజయ్ది. అంతేకాదు.. ఆ దూకుడు ఏమాత్రం తగ్గించుకోలేదు. ఇప్పుడు రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగినా.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నప్పటికీ బిజెపి వారియర్ బండి సంజయ్ వైఖరిలో గానీ, ఆయన దూకుడులో గానీ ఏమాత్రం మార్పు రాలేదు. పైగా.. ఇప్పుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా వ్యవహరిస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలపైనా, లోపాలపైనా ఎప్పటికప్పుడు ధ్వజమెత్తుతున్నారు. ప్రత్యర్థులు ఎవరైనా సరే.. వాళ్లకు ముచ్చెమటలు పట్టించే నైజం బండి సంజయ్ది. తాను విద్యార్థి దశలో ఉన్నప్పటి నుంచీ.. తొలి నాళ్ల నుంచీ ప్రజా సమస్యలపై సమరశంఖం పూరిస్తూనే ఉన్నారు. ఆ అనుభవంతోనే, ఆ నైజంతోనే.. ప్రజా సంగ్రామ యాత్రతో ప్రజల్లోకి పయనమయ్యారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశారు. ప్రజల్లోకి మరింతగా దూసుకెళ్లారు. మొదటినుంచీ పార్టీ కార్యకర్తలతో విడదీయరాని అనుబంధం ఆయన సొంతం. ఆ ధైర్యంతోనే, ఆ తెగువతోనే గులాబీ కోటలో కాషాయ జెండా పాతారు బండి సంజయ్. ఓవైపు ప్రజా సంగ్రామ యాత్రతో ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లిన చొరవతో పాటు.. భాగ్యనగరంలో కాషాయ రెపరెపలు సాగించిన వ్యవహారం చూసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా బండి సంజయ్పై అభినందనల వర్షం కురిపించారు. ప్రతిసారికీ ఉత్తర భారతానికే పరిమితమయ్యే బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశం బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో భాగ్యనగరంలో నిర్వహించడం అనేది ఒక మైలు రాయి.





కేంద్ర ప్రభుత్వాన్ని నడిపిస్తోన్న భారతీయ జనతాపార్టీ ప్రభుత్వ పెద్దలు, బీజేపీ జాతీయ నాయకత్వం, జాతీయ స్థాయి నాయకత్వం అంతా ఆ సమయంలో హైదరాబాద్ బాట పట్టింది. ప్రధానమంత్రి నుంచి మొదలుకొని, జాతీయ కార్యవర్గ సభ్యుల దాకా.. ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నడిపిస్తోన్న ముఖ్యనేతల నుంచి తెలంగాణకు చెందిన కార్యకర్తల దాకా తరలి రావడంతో భాగ్యనగరమంతా కాషాయ మయం అయిపోయింది. అయితే, పదవులు, బాధ్యతలు ఎవరికీ, ఎప్పటికీ శాశ్వతం కావన్నవి నిజం చేస్తూ.. రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకోవాల్సిన అనివార్య పరిస్థితులు వచ్చినప్పుడు కూడా బండి సంజయ్లో స్పార్క్ ఏమాత్రం తగ్గలేదు. కానీ, ఆ బాధ్యతల నుంచి తప్పుకోగానే పార్టీ క్యాడర్ లో మాత్రం నైరాశ్యం అలుముకుంది. బీజేపీ అంటేనే సామాన్య కార్యకర్తలు, బీజేపీ అంటేనే నిబద్ధత కలిగిన పార్టీ, బీజేపీ అంటేనే కార్యకర్తల పార్టీ అన్న నానుడిని నిజం చేస్తూ.. తదుపరి ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందగానే.. అధిష్టానం బండి సంజయ్కి కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు అప్పగించింది. అలా.. ఒక సామాన్య కార్యకర్త నుంచి మొదలైన బండి సంజయ్ ప్రస్థానం ఇప్పుడు కేంద్ర మంత్రివర్గంలోకి ప్రవేశించింది. తొలినుంచీ తనకు ఉన్న సహజ దూకుడు ధోరణి, ముక్కుసూటి తత్వంతో ముందుకెళ్లే బండి సంజయ్ కుమార్.. ఇటీవల జరిగిన కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠంపై బీజేపీ అభ్యర్థిని కూర్చోబెట్టేలా బండి సంజయ్ తనదైన వ్యూహంతో దూసుకెళ్లారు. తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకున్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థపై కమలం వికసించేలా చేశారు.





తెలంగాణ రాజకీయ చిత్రపటంపై భారతీయ జనతాపార్టీ ముద్రను బలంగా వేయడంలో బండి సంజయ్ పాత్ర కీలకం. 'ఒక సామాన్య కార్యకర్తగా ప్రస్థానాన్ని మొదలుపెట్టి, కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ ప్రయాణంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. ఎన్ని కష్టాలొచ్చినా తాను నమ్మిన సిద్ధాంతాన్ని మాత్రం విడిచిపెట్టలేదు. 'సడెన్ రియాక్షన్.. స్ట్రాంగ్ యాక్షన్' అనే శైలితో కమల దళంలో ఆయన నింపిన జోష్, రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయానికి తెరలేపింది. రాష్ట్ర రాజకీయాల్లో అంతవరకు ఉన్న సమీకరణాలను తిరగరాస్తూ ప్రత్యర్థుల కోటలను బద్దలు కొట్టడం తిరుగులేని సంచలనమే. తెలంగాణలో బీజేపీ ప్రస్థానాన్ని 'బండి సంజయ్కి ముందు.. బండి సంజయ్ తర్వాత' అని చెప్పుకోవడం అతిశయోక్తి కానే కాదు. ఒకప్పుడు మూడో స్థానంలో ఉన్న పార్టీని అధికారంలోకి వచ్చే ఛాన్స్ ఉందనే చర్చల దాకా తీసుకెళ్లడం, క్షేత్రస్థాయిలో పార్టీని అంత స్ట్రాంగ్ గా తయారు చేయడంలో కూడా ఆయన నాయకత్వం కారణమైందనడంలో సందేహం ఏమీలేదు. కాషాయ కార్యకర్తలు ఎవరిని కదిలించినా ఈ అంశాలను కుండబద్దలు కొడతారు.









# సంజయ్ దూకుడుతో ప్రత్యర్థులకు బ్రేకులు





దక్షిణాది రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణపై భారతీయ జనతా పార్టీ చాలాకాలంగా ఫోకస్ చేసింది. ఇక్కడ తమకు అధికారంలోకి వచ్చేందుకు అవకాశాలున్నాయని ఆ పార్టీ కరాఖండిగా భావిస్తోంది. ఆ దిశగానే కార్యాచరణను సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలోనే 2020 మార్చిలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్ష బాధ్యతలను బండి సంజయ్ కు అప్పగించారు. పార్టీ రాష్ట్ర కమిటీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత బీజేపీ క్యాడర్ లో బండి సంజయ్ ఉత్సాహన్ని నింపారు. అప్పట్లో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి బండి సంజయ్ కంటిమీద కునుకు లేకుండా చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అసలు పోటీ బీఆర్ఎస్, బీజేపీ మధ్యే అన్న పరిస్థితికి పార్టీని తీసుకెళ్లారు బండి సంజయ్. రాష్ట్రమంతటా అదే వాతావరణం అప్పట్లో నెలకొంది. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని వెనక్కునెట్టి కమలం పార్టీ పవర్ రేస్ లో ముందంజలోకి వెళ్లింది. అయితే, ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలతో బండి సంజయ్ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి ఎదురయ్యింది. ఈ అనుకోని హఠాత్పరిణామం తో.. కాషాయ కేడర్ లో నిరుత్సాహం నెలకొనడంతో ఆ పార్టీ పవర్ రేసులో కాస్త వెనుకబడింది.



2018లో రాష్ట్రంలో కేసీఆర్ రెండోసారి అధికారంలోకి వచ్చారు. ఇక గులాబీ పార్టీకి తిరుగులేదనే రీతిలో ఆ పార్టీ తీరు అప్పట్లో ఉండేదనే విమర్శలున్నాయి. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించినా కూడా కేసులు, నిర్భంధాలు కొనసాగించారని అప్పట్లో ఆ ప్రభుత్వంపై విపక్షాలు ఆరోపణలు చేశాయి. ఇలాంటి రాజకీయ వాతావరణంలో బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం వచ్చింది. పార్టీ అధ్యక్షుడి హోదాలో ఆయన మరింత దూకుడుగా వ్యవహరించారు. అప్పటి కేసీఆర్ సర్కార్ తీరుపై గుక్కతిప్పుకోనీయకుండా ఆందోళనలు నిర్వహించారు. యువత, నిరుద్యోగులను తమ వైపుకు తిప్పుకొనేందుకు ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో సర్కార్ తీరుపై ధర్నాలు, నిరసనలు చేపట్టారు. దూకుడుగా రాజకీయాలు చేయడంతో ప్రత్యర్థులకు కొరకరానికొయ్యగా తయారయ్యారు. అప్పట్లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ కంటే పవర్ రేసులో బీజేపీ ముందు వరుసలోకి వచ్చి నిలబడడంలో సంజయ్ పాత్ర కీలకం అనేది ఎవరూ కాదనలేని సత్యం. ఒకానొక సమయంలో కాంగ్రెస్ పార్టీ మూడో స్థానానికే పరిమితం అవుతుందా అనే చర్చ కూడా నెలకొంది. దుబ్బాక, హుజూరాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా ఆ పార్టీ గణనీయమైన కార్పోరేటర్లను గెలుచుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలు వస్తాయా? అనే రాజకీయ చర్చలు అప్పట్లో జోరుగా నడిచాయి.

## బీజేపీలోకి కీలక నేతల వలసలు

బండి సంజయ్ కుమార్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిన సమయంలో.. ఆయన వ్యూహాల్లో భాగంగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లోని కొందరు కీలక నాయకులు బీజేపీలో చేరారు. బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ తో పాటు అప్పట్లో కేసీఆర్ సర్కార్కు వ్యతిరేకంగా పోరాడేది బీజేపీ మాత్రమేననే సంకేతాలు ప్రజల్లోకి పంపించడంలో సక్సెస్ అయ్యారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాకుండా ఉండాలని భావించే నాయకులు బీజేపీని తమ రాజకీయ డెస్టినేషన్గా అప్పట్లో భావించారంటే బండి సంజయ్ ఎంత స్ట్రాంగ్గా బీజేపీకి పునాదులు నిర్మించారో అర్థమవుతుంది. ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, స్వామిగౌడ్, దాసోజు శ్రవణ్ కుమార్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, విజయశాంతి, ఏపీ జితేందర్ రెడ్డి వంటి నాయకులు ఆ సమయంలోనే కమలం పార్టీలో చేరారు. మరికొందరు నాయకులు కూడా బీజేపీ వైపు చూస్తున్నారనే ప్రచారం కూడా అప్పట్లో సాగింది. దీనికితోడు ఆ సమయంలోనే జరిగిన దుబ్బాక, హుజూరాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కు దిమ్మదిరిగే షాక్ ఇచ్చింది. అదే సమయంలో అప్పటివరకు రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మూడోస్థానానికి పరిమితమైంది. ఈ పరిణామాలను పరిశీలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు జరిగే అవకాశం ఉందనే చర్చలు కూడా సాగాయి. ఈ రాజకీయ వాతావరణంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లోని నాయకులు కమలం పార్టీ వైపు చూశారు. రాష్ట్రంలో రాజకీయంగా బలపడేందుకు కమలం పార్టీ కూడా ఆపరేషన్ ఆకర్ష్ ను ప్రోత్సహించింది. ఇతర పార్టీల్లోని కీలక నాయకులు కూడా కాషాయ పార్టీలో చేరేందుకు ఆసక్తిగా ఉన్నారనే చర్చ అప్పట్లో రాష్ట్రంలో రాజకీయ వాతావరణాన్ని మార్చేసింది. రాష్ట్రంలో బీజేపీకి అనుకూల వాతావరణం ఉందనే చర్చ ప్రారంభమైంది.













# ప్రజా సమస్యలపై తనదైన మార్క్



భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై బండి సంజయ్ సారథ్యంలో ఆందోళనలు నిర్వహించారు. నిరుద్యోగుల సమస్యలు, రైతుల సమస్యలు, టెన్త్ క్లాస్ ప్రశ్నాపత్రం లీక్ వంటి సమస్యలపై ఆయన రాజీలేని పోరాటం చేశారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ అప్పట్లో బండి సంజయ్ చేసిన ఆందోళనలు ప్రభుత్వాన్ని ఓ కుదుపు కుదిపాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకే వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం నడిచినప్పుడు, రైతుల పక్షాన నిలిచి క్షేత్రస్థాయిలో పోరాడారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించడానికి కొనుగోలు కేంద్రాలను సందర్శించినప్పుడు ప్రభుత్వ మద్దతు దారులతో జరిగిన దాడులను సైతం ఎదుర్కొని రైతులకు మద్దతుగా నిలిచారు. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరుతూ.. నిరుద్యోగులతో కలిసి ఆందోళనలు నిర్వహించారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో కలిసి పోరు సాగించారు. డీఎస్సీ, గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా నిరసనలు, ఆందోళనలు చేపట్టారు. అంతేకాదు.. పోటీ పరీక్షల్లో అవకతవకలపై పెద్ద ఎత్తున పోరాటం చేశారు. గ్రూప్ పరీక్షల్లో అవకతవకల ఆరోపణలపై ప్రభుత్వం తీరును ఎండగట్టారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై బండి సంజయ్ నిరంతరం పోరాడారు. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నాటి





ఐటీ మంత్రి కేటీఆర్ రాజీనామాకు డిమాండ్ చేశారు. బాధితులకు పరిహారం ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్లోని బీజేపీ కార్యాలయంలో నిరాహార దీక్ష చేపట్టారు. వరంగల్, మహబూబ్ నగర్ వంటి ప్రాంతాల్లో వేలాది మంది నిరుద్యోగులతో ర్యాలీలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 317 కి వ్యతిరేకంగా ఆయన పెద్ద ఎత్తున ఆందోళన



చేశారు. ఆ సమయంలో కరీంనగర్లో తన ఎంపీ కార్యాలయంలో ఆయన చేపట్టిన 'జాగరణ దీక్ష' సంచలనం సృష్టించింది. ఆయన దీక్షను భగ్నం చేయడానికి పోలీసులు గ్యాస్ కట్టర్లతో తలుపులు పగులగొట్టి ఆయనను



అరెస్ట్ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ఉద్రిక్తతకు దారితీసింది. ఉద్యోగుల తరపున ఆయన చేసిన పోరాటాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా అభినందించారు. పదవ తరగతి ప్రశ్నపత్రం వాట్సాప్లో వచ్చిన వ్యవహారంలో ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిని ఆయన రాజకీయ కక్ష సాధింపుగా అభివర్ణించి పోరాడారు. తప్ప ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. అంతేకాదు.. లాక్డౌన్ సమయంలో పెరిగిన విద్యుత్ బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు నిర్వహించారు.









# బిజెపికి మైలురాయిగా
# ప్రజా సంగ్రామ యాత్ర









బిజెపికి మైలురాయిగా ప్రజా సంగ్రామ యాత్ర

బండి సంజయ్ కుమార్ చేపట్టిన 'ప్రజా సంగ్రామ యాత్ర' తెలంగాణ రాజకీయాల్లో ఒక మైలురాయిగా నిలిచింది. 2021లో ప్రారంభమైన ఈ పాదయాత్ర, అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ కు ప్రత్యా మ్నాయంగా బీజేపీని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ యాత్ర ఉద్దేశం. దీంతో పాటుగా తెలంగాణలో కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలనేది టార్గెట్. 'రాక్షస పాలనను అంతం చేయ డం - రామరాజ్యాన్ని స్థాపించడం' అనే నినాదంతో ఆయన ముందుకు సాగారు. బండి సంజయ్ ఈ పాదయాత్రను మొత్తం ఐదు విడతలుగా నిర్వహించారు. 2021 ఆగస్టులో ఫస్ట్ ఫేజ్ యాత్ర ప్రారంభమైంది. హైదరాబాద్లోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభమైన యాత్ర హుజూరాబాద్లో ముగిసింది. ఇది సుమారు 36 రోజుల పాటు 438 కిలోమీటర్లు సాగింది. 2022 ఏప్రిల్ లో రెండో విడత యాత్ర స్టార్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ లో రెండో విడత పాదయాత్ర ప్రారంభమై రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ముగిసింది. ఈ విడతలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాప్యంపై ప్రధానంగా ఫోకస్ చేశారు. 2022 ఆగస్టులో మూడో విడత యాత్రను యాదాద్రి ఆలయం నుంచి ప్రారంభించారు. వరంగల్ లోని భద్రకాళి ఆలయం వద్ద మూడో విడత యాత్ర ముగిసింది. ఈ యాత్ర మధ్యలో జనగామ వద్ద ఉద్రిక్తత నెలకొంది. 2022 సెప్టెంబర్లో నాలుగోవిడత యాత్రను ప్రారంభించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ప్రారంభమైన యాత్ర ఇబ్రహీంపట్నం వరకు సాగింది. ఇందులో పట్టణ ప్రాంత సమస్యలపై దృష్టి సారించారు. 2022 నవంబర్లో ఐదో విడత పాదయాత్ర ప్రారంభమైంది. నిర్మల్ జిల్లాలో ప్రారంభమైన యాత్ర కరీంనగర్లో ముగిసింది.పాదయాత్ర పొడవునా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అర్హులైన పేదలకు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. భూ సమస్యలు, ధరణి ద్వారా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై గళమెత్తారు. ఎన్నికల హామీలో పేర్కొన్న నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. రైతుల రుణమాఫీ సక్రమంగా అమలు కాకపోవడంపై నిరసన వ్యక్తం చేశారు. రాత్రిపూట గ్రామాల్లోనే బస చేస్తూ పేదలతో కలిసి భోజనం చేస్తూ వారి కష్టాలను స్వయంగా విన్నారు. ప్రతి విడత ముగింపు సభకు అమిత్ షా, జేపీ నడ్డా వంటి అగ్ర నేతలు హాజరై యాత్రకు జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చారు. యాత్ర పొడవునా అనేక చోట్ల పోలీసుల ఆంక్షలు, కోర్టు కేసులు, అరెస్టులు జరిగాయి. అయినప్పటికీ ఆయన వెనక్కి తగ్గకుం డా యాత్రను కొనసాగించారు. ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా బండి సంజయ్ సుమారు 1,500 కిలోమీటర్లకు పైగా నడిచారు. ఈ యాత్ర తెలంగా ణ బీజేపీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో బండి సంజయ్ ని ఒక మాస్ లీడర్గా నిలబెట్టింది. మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర సాగే సమయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా యి. లిక్కర్ స్కామ్ అంశంపై ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలకు నిరసనగా బీఆర్ఎస్ కార్యకర్తలు బండి సంజయ్ పాదయాత్రను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని పామిగూడెం వద్ద బీజేపీ-బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో పరిస్థితి అదుపు తప్పింది. ఉద్రిక్తతలను తగ్గించేం దుకు పోలీసులు బండి సంజయ్ను బలవంతంగా అరెస్ట్ చేశారు. ఆయనను అక్కడి నుండి తరలించి కరీంనగర్లోని తన నివాసంలో గృహనిర్బంధం చేశారు. యాత్రను నిలిపివేయాలని నోటీసులు ఇచ్చినప్పటికీ బీజేపీ కోర్టును ఆశ్రయించింది. పాదయాత్రకు హైకోర్టు అనుమతినిస్తూ తీర్పునివ్వ డంతో ఆయన తిరిగి యాత్రను ప్రారంభించారు. ఇది పార్టీ శ్రేణుల్లో పెద్ద విజయోత్సాహాన్ని నింపిం ది. ఐదవ విడత పాదయాత్ర ప్రారంభ సభ నిర్మల్లో జరిగింది. చారిత్రాత్మక నేపథ్యం ఉన్న ఈ ప్రాంతం లో సభ నిర్వహించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అప్పటి మహారాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.









# దుబ్బాక ఉపఎన్నికల్లో గెలుపుతో
# జైత్రయాత్ర ప్రారంభం

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వచ్చిన దుబ్బాక ఉపఎన్నికను బండి సంజయ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ ఎన్నికలో విజయం సాధించడంలో బండి సంజయ్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. అధికార పార్టీ బీఆర్ఎస్ కు కంచుకోటగా ఉన్న సిద్దిపేట జిల్లాలో మంత్రి హరీష్ రావు వ్యూహాలను ఎదుర్కోవడం సామాన్యమైన విషయం కాదు. అయితే బండి సంజయ్ 'ఢీ అంటే ఢీ' అంటూ ప్రచారం నిర్వహించారు. ఆయన ప్రసంగాలు కార్యకర్తల్లో మునుపెన్నడూ లేని ఉత్సాహాన్ని నింపాయి. ప్రచార సమయంలో సిద్దిపేటలో జరిగిన సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు బంధువుల ఇళ్లలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో పోలీసులు కావాలనే డబ్బుల బ్యాగులు తెచ్చి అక్కడ పెట్టారని బీజేపీ ఆరోపించింది. తమ అభ్యర్థి ఇంటిపై జరుగుతున్న సోదాలను అడ్డుకోవడానికి సిద్దిపేట వెళ్తున్న బండి సంజయ్ను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు.



ఆ సమయంలో పోలీసులకు, సంజయ్కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు ఆయనను బలవంతంగా అరెస్ట్ చేసి కరీంనగర్కు తరలించారు. అరెస్ట్ చేసే సమయంలో పోలీసులు తనతో దురుసుగా ప్రవర్తించారని బండి సంజయ్ అప్పట్లో ఆరోపించారు. తన మెడ పట్టి నెట్టారని సంజయ్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎంపీ ఆఫీసులో ఆయన చేపట్టిన దీక్షలు కూడా పోలీసుల ఆంక్షల మధ్య సాగాయి. పోలీసులు బండి సంజయ్ను అడ్డుకోవడం, రఘునందన్ రావు బంధువుల ఇళ్లలో సోదాలు చేయడం వంటి ఘటనలు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకతను బీజేపీ తనకు అనుకూలంగా మలుచుకుంది. 'ఒక ప్రతిపక్ష నాయకుడిని ఇంతగా వేధిస్తారా?' అనే చర్చ సామాన్య ప్రజల్లో మొదలైంది. ఇది చివరికి పోలింగ్ సరళిని ప్రభావితం చేసింది. బండి సంజయ్ నాయకత్వంలోని బీజేపీ సోషల్ మీడియా వింగ్ సిద్దిపేటలో జరిగిన గొడవలకు సంబంధించిన వీడియోలను విపరీతంగా వైరల్ చేసింది. 'తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది' అనే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో సంజయ్ సక్సెస్ అయ్యారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు 1,079 ఓట్లతో గెలిచారు. దుబ్బాక ఉపఎన్నికలో గెలుపు ద్వారా బీఆర్ఎస్ కు బీజేపీ సవాల్ విసిరింది.

## హుజూరాబాద్ బైపోల్లో బీజేపీ గెలుపుతో కేసీఆర్‌కు మరో షాక్

దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలుపుతో ఉత్సాహంగా ఉన్న బీజేపీకి హుజూరాబాద్ బైపోల్ లో మరో విజయం సాధించడం ద్వారా అధికార బీఆర్ఎస్కు దిమ్మదిరిగి మైండ్ బ్లాంకయ్యింది. హుజూరాబాద్ ఉప ఎన్నికను పురస్కరించుకొని దళితులకు దళితబంధు పథకాన్ని కేసీఆర్ సర్కార్ ప్రారంభించిందని అప్పట్లో విపక్షాలు విమర్శలు చేశాయి. ఈ అసెంబ్లీ స్థానం నుంచి వరుసగా విజయం సాధిస్తూ వచ్చిన ఈటల రాజేందర్ బీఆర్ఎస్ లో వేటు పడిన తర్వాత ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేశారు. దీంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. హుజూరాబాద్ ఉప ఎన్నికలో బీజేపీ విజయం సాధించడంలో అప్పటి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పాత్ర చాలా కీలకంగా చెప్పుకోవాలి. బండి సంజయ్ దూకుడు ఈ గెలుపులో ప్రధాన పాత్ర పోషించింది. హుజూరాబాద్ ఉప ఎన్నికకు ముందే బండి సంజయ్ తన మొదటి విడత ప్రజా సంగ్రామ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర ద్వారా క్షేత్రస్థాయిలో కేడర్ను ఉత్సాహం నింపారు. అధికార బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన వాతావరణాన్ని సృష్టించారు. ఇది హుజూరాబాద్ ఓటర్లపై సానుకూల ప్రభావం చూపింది.బండి సంజయ్ తనదైన శైలిలో ఘాటైన ఉపన్యాసాలతో ఎన్నికల ప్రచారాన్ని వేడెక్కించారు. 'ఆత్మగౌరవం వర్సెస్ అహంకారం' అనే నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. కేసీఆర్ ప్రభుత్వంపై ఆయన చేసిన విమర్శలు యువతను ఆకర్షించాయి. ఓ వర్గం ఓటర్లను తమ వైపునకు మళ్లేలా చేశాయి. ఈటల రాజేందర్ పార్టీలోకి కొత్తగా



వచ్చినప్పటికీ పాత బీజేపీ నాయకులతో, కార్యకర్తలతో ఆయన కలిసి పనిచేసేలా బండి సంజయ్ సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్లను యాక్టివేట్ చేయడం ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంచడంలో సఫలమయ్యారు. ఈ ఎన్నిక ప్రాముఖ్యతను జాతీయ నాయకత్వానికి వివరించి కేంద్ర మంత్రులు, కీలక నేతలు హుజూరాబాద్లో ప్రచారం చేసేలా చూశారు. దీనివల్ల ఇది కేవలం ఒక నియోజకవర్గ ఉప ఎన్నిక కాకుండా రాష్ట్రవ్యాప్త చర్చగా మారింది. అధికార పార్టీ యంత్రాంగం, పోలీసుల ఒత్తిడి ఉన్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఒక్క హుజురాబాద్ నియోజకవర్గం పైనే ఫోకస్ చేసినప్పటికీ.. బీజేపీ కార్యకర్తలు ధైర్యంగా పోరాడేలా బండి సంజయ్ వారికి అండగా నిలిచారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఆయన నియోజకవర్గంలోనే ఉండి ప్రచారాన్ని పర్యవేక్షించారు.









# జీహెచ్ఎంసీలో బెటర్ రిజల్ట్స్

2020లో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అద్భుత విజయంలో బండి సంజయ్ కీలకపాత్రగా రాజకీయ విశ్లేషకులు ప్రశంసలు కురిపించారు. జీహెచ్ఎంసీలో 4 సీట్ల నుంచి 48 సీట్లు గెలుచుకోవడంలో కేవలం బండి సంజయ్ నాయకత్వమే కారణమని కమలదళంలో చర్చ సాగింది. బండి సంజయ్ తనదైన శైలిలో 'హిందుత్వ' ఎజెండాను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ దూకుడు వైఖరితో ఒకవర్గం ఓటు బ్యాంక్ ఏకమై బీజేపీకి అనుకూలంగా మారింది. రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన గల్లీ గల్లీలో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వంపై, ఎంఐఎం పార్టీపై ఆయన చేసిన ఘాటైన విమర్శలు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయి. జాతీయ స్థాయి నేతలయిన అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్, జేపీ నడ్డాను రంగంలోకి దింపడంలో కూడా ఆయన వ్యూహం




పనిచేసింది. అంతేకాదు.. జీహెచ్ఎంసీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందే జరిగిన దుబ్బాక ఉప ఎన్నికల ఫలితాలు బీజేపీ క్యాడర్ లో జోష్ నింపాయి. ఆ గెలుపు ఇచ్చిన ఊపును ఏమాత్రం తగ్గనివ్వకుండా హైదరాబాద్ ఎన్నికలకు పార్టీని సిద్ధం చేయడంలో బండి సంజయ్ సఫలమయ్యారు. అంతేకాదు.. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడంతో





తమ పార్టీకి అధికారం కట్టబెడితే ఏం చేస్తామో ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు వచ్చిన వరదల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా ప్రచార అస్త్రంగా బీజేపీ ఉపయోగించుకుంది. తన మాస్ ఇమేజ్తో యువతను పెద్ద సంఖ్యలో పార్టీ వైపు సంజయ్ మళ్లించారు. ప్రతి డివిజన్లోనూ పార్టీ కార్యకర్తలను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో పోరాడేలా వారిని ప్రోత్సహించారు.

## బండి సంజయ్

## సర్జికల్ స్ట్రైక్ మాస్ వార్నింగ్

పాతబస్తీలో 'సర్జికల్ స్ట్రైక్' చేస్తామన్న బండి సంజయ్ వ్యాఖ్యలు అప్పట్లో పెను సంచలనం సృష్టించాయి. 2020లో జిహెచ్ఎంసి ఎన్నికల సమయంలో తన సహజ దూకుడు స్వభావాన్ని బండి సంజయ్ పాత బస్తీలో కూడా కొనసాగించారు. హైదరాబాద్ ఓల్ సిటీలో అక్రమంగా తిష్ట వేసిన బంగ్లాదేశ్ రోహింగ్యాలు, పాకిస్తానీ టెర్రరిస్టులను కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సర్జికల్ స్ట్రైక్ చేసి మరీ ఇక్కడి నుంచి తరిమేస్తామని బండి సంజయ్ ఆవేశంగా చేసిన వార్నింగ్ జాతీయ స్థాయిలో చర్చనీయాంశం అయింది. బండి సంజయ్ ఇచ్చిన ఆ వార్నింగ్ తో అప్పటినుంచి పాత బస్తీలో ఆ సాంఘిక కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయని పోలీసు రికార్డులు చెబుతున్నాయి. రేపటిలాగే సహజంగా వ్యవహరిస్తే కేంద్ర ప్రభుత్వంతో బండి సంజయ్ అన్నంత పని చేయిస్తాడన్న భయం అక్కడ నెలకొందని పరిశీలకులు చెబుతున్న మాట.




















# మునుగోడులో బీఆర్ఎస్‌కు చుక్కలు





కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలో చేరిన సమయంలో మునుగోడు ఎమ్మెల్యే పదవికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారు. దీంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. 2022 నవంబర్ లో బైఎలక్షన్స్ జరిగాయి. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం బీఆర్ఎస్, బీజేపీ హోరాహోరీ పోరు సాగింది. తెలంగాణ రాజకీయ చరిత్రలోనే అత్యంత ఖరీదైన, హోరాహోరీగా సాగిన ఎన్నికగా నిలిచింది.ఈ ఎన్నికను బీఆర్ఎస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగారు. ప్రతి గ్రామానికి ఒక మంత్రి, ఎమ్మెల్యేను ఇంచార్జ్గా నియమించారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మునుగోడులోనే ఉండి ప్రచారం చేయడం బీజేపీకి గట్టి పోటీని ఇచ్చింది. మునుగోడు నియోజకవర్గంలో కమ్యూనిస్ట్ పార్టీలకు గణనీయమైన ఓటు బ్యాంక్ ఉంది. ఈ ఎన్నికలో వారు అధికార పార్టీకి మద్దతు ప్రకటించారు. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా వారు బీఆర్ఎస్తో చేతులు కలిపారు. అయితే, మునుగోడులో బీజేపీ ఓడిపోయినా ఆ పార్టీకి 86 వేల ఓట్లు వచ్చాయి. ఆ పార్టీకి ఇంత భారీ స్థాయిలో ఈ నియోజకవర్గంలో ఓట్లు రావడం అదే ప్రథమం. మునుగోడులో బీఆర్ఎస్ను చావుతప్పి కన్నులొట్టబోయేలా చేసిన ఆ పరిణామం బీజేపీకి పెరిగిన బలాన్ని చూపించింది.

## కార్యకర్తలతో బండి అనుబంధం

బండి సంజయ్ కుమార్ సాధారణ కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన నాయకుడు., పార్టీ కేడర్తో ఆయనకు ఉన్న అనుబంధం చాలా ప్రత్యేకమైనది. బండి సంజయ్ స్వయంగా ఆర్ఎస్ఎస్, ఏబీవీపీలో పనిచేశారు. అందుకే ఆయన గ్రౌండ్ లెవల్లో కార్యకర్తలు పడే కష్టాలను బాగా అర్థం చేసుకోగలరని పార్టీ శ్రేణులు భావిస్తాయి. ఆయన ఎప్పుడూ తనను తాను 'ఒక సామాన్య కార్యకర్తను' అని చెప్పుకోవడానికి ఇష్టపడతారు. తెలంగాణలో బీజేపీని ఒక అగ్రెసివ్ పార్టీగా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. పోలీసు కేసులు, అరెస్టులు ఎదురైనప్పుడు ఆయన వెనక్కి తగ్గకుండా పోరాడే తీరు కార్యకర్తల్లో పెద్ద ఎత్తున ధైర్యాన్ని నింపింది. పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదైనప్పుడు లేదా వారిపై దాడులు జరిగినప్పుడు ఆయన స్వయంగా అక్కడికి వెళ్లి పరామర్శించడం, వారికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం కార్యకర్తల్లో ఆయన పట్ల విపరీతమైన క్రేజ్ పెంచింది.'ప్రజా సంగ్రామ యాత్ర' సమయంలో ఆయన వేల కిలోమీటర్లు నడిచారు. ఆ సమయంలో ఎండను కూడా లెక్కచేయకుండా అయినా సరే రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసిన సందర్భాలు ఉన్నాయి. తన కోసం కాకుండా తన అనుచరుల కోసం ఆయన పడే ఆరాటం కార్యకర్తలను ఆయనకు 'అభిమానులు'గా మార్చింది. బండి సంజయ్ కార్యకర్తలకు కేవలం ఒక నాయకుడిలా మాత్రమే కాకుండా, వారితో కలిసి పోరాడే ఒక 'సైనికుడిలా' కనిపిస్తారు.







కార్యకర్తలతో కలిసి భోజనం చేయడం, వారితో కలిసి నేలపై కూర్చోవడం వంటి చర్యలు ఆయనను కార్యకర్తలకు దగ్గర చేశాయి. కార్యకర్తలను పేరుపేరునా పలకరించడం, వారితో సెల్ఫీలు దిగడం ద్వారా ఒక సాధారణ నాయకుడిలా వారితో కలిసిపోయేవారు. ప్రత్యర్థులపై ఆయన చేసే ఘాటైన విమర్శలు పార్టీ క్యాడర్లో జోష్ నింపుతాయి. 'హిందుత్వ' ఎజెండాను బలంగా వినిపించడం ద్వారా ఆ భావజాలం ఉన్న యువతను ఆయన ఎక్కువగా ఆకట్టుకున్నారు. మునుగోడు ఉప ఎన్నిక సమయం లేదా ఇతర నిరసనల సమయంలో కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని తెలిస్తే, అర్ధరాత్రి

















## బండి సంజయ్‌కు ప్రధానమంత్రి

# నరేంద్ర మోదీ ప్రశంసలు



బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే హైదరాబాద్లో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ కార్యవర్గ సమావేశాలను పురస్కరించుకొని విజయ సంకల్ప సభను భాగ్యనగరంలో నిర్వహించారు. జాతీయ కార్యవర్గ సమావేశాలు, విజయ సంకల్ప సభ తెలంగాణ బీజేపీ చరిత్రలో మైలురాళ్లుగా నిలిచాయి. ముఖ్యంగా ఈ కార్యక్రమాల నిర్వహణలో బండి సంజయ్ కుమార్ కృషిని ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా అభినందించడం అప్పట్లో రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. 2022 జూలైలో హైద్రాబాద్లో జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. దాదాపు 18 ఏళ్ల తర్వాత హైదరాబాద్లో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. దీనికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సహా దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ అగ్రనేతలు, ముఖ్యమంత్రులు తరలివచ్చారు. ఈ సమావేశాలను హైదరాబాద్లో నిర్వహించడం ద్వారా తెలంగాణపై బీజేపీకి ఎంతటి ప్రాధాన్యత ఉందో జాతీయ నాయకత్వం స్పష్టం చేసింది. ఈ సమావేశాల ముగింపు సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించిన 'విజయ సంకల్ప సభ' భారీ జనసందోహంతో అత్యంత విజయవంతమైంది. ఈ సమావేశాల్లో బండి సంజయ్ నాయకత్వ శైలిని, ఆయన పోరాట పటిమను ప్రధాని మోదీ బహిరంగంగానే కొనియాడారు. బండి సంజయ్ చేపట్టిన 'ప్రజా సంగ్రామ యాత్ర' వ్యూహాన్ని, దాని వెనుక ఉన్న శ్రమను మోదీ మెచ్చుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎదురైన అడ్డంకులను తట్టుకుని పాదయాత్రను విజయవంతం చేయడంపై ఆయన ప్రశంసలు కురిపించారు. ఇతర రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు కూడా బండి సంజయ్ క్షేత్రస్థాయి పనితీరును, ప్రజల్లోకి వెళ్లే విధానాన్ని చూసి నేర్చుకోవాలని ప్రధాని సూచించినట్లు సమాచారం.

### అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకోవడంతో క్యాడర్‌లో నైరాశ్యం

అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్ తప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. సంస్థాగత ప్రక్రియలో భాగంగానే అధ్యక్షులను మార్చినట్టుగా పార్టీ జాతీయ



నాయకత్వం ప్రకటించింది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులను ఒకేరోజు మార్చేసింది. బండి సంజయ్ స్థానంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి బాధ్యతలను అప్పగించింది. 2023 జూలై 4న కిషన్ రెడ్డి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. బండి సంజయ్ వైఖరి అత్యంత దూకుడుగా ఉండేది. . రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించినప్పటికీ, పార్టీ ఆయన సేవలను విస్మరించలేదు. వెంటనే ఆయన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించి గౌరవం ఇచ్చింది. బండి సంజయ్ను తొలగించడం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న కరడుగట్టిన కార్యకర్తలు కొంత నిరాశకు గురయ్యారు. ఆయన దూకుడు వల్లే పార్టీ గ్రామ స్థాయికి చేరిందని వారు భావించారు.



## అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి నిరాశ

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 8 స్థానాలకే పరిమితం కావడానికి బండి సంజయ్ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకోవడమే ఒక ముఖ్యమైన కారణమని ఆ పార్టీ శ్రేణులు బలంగా నమ్ముతాయి. బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 'ప్రజా సంగ్రామ యాత్ర' ద్వారా బిజెపిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి తామే ప్రత్యామ్నాయం అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన విజయవంతమయ్యారు. కానీ ఆయన అధిష్టానం నిర్ణయానుసారం అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకోవడంతో పార్టీ గ్రాఫ్ పడిపోయిందనే అభిప్రాయం ఉంది. గ్రౌండ్ లెవల్ కార్యకర్తల్లో బండి సంజయ్కు మంచి ఫాలోయింగ్ ఉండేది. ఇప్పటికీ ఉంది. ఆయన హిందుత్వ అజెండా, దూకుడుగా చేసే ప్రసంగాలు కార్యకర్తలను ఉత్తేజపరిచేవి. ఆయనను తొలగించడంతో కార్యకర్తలు కొంత స్తబ్ధతకు లోనయ్యారు. ఇది ఎన్నికల ప్రచారంలో ప్రతిబింబించిందని పార్టీ కేడర్ చెప్పుకుంటూంటారు.

## రాష్ట్ర బీజేపీ.. బండి సంజయ్‌కు ముందు.. ఆ తర్వాత...

తెలంగాణ భారతీయ జనతా పార్టీ ప్రస్థానంలో బండి సంజయ్ కుమార్ నాయకత్వం ఒక కీలక మలుపుగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తారు. బండి సంజయ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టక ముందు.. పార్టీ ఉనికి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో దూకుడు తక్కువగా ఉండేదనేది అందరి భావన. కేవలం కొన్ని పట్టణ ప్రాంతాలకే పార్టీ పరిమితమైందనే అభిప్రాయం ఉండేది. అప్పట్లో కాంగ్రెస్ పార్టీనే ప్రధాన ప్రతిపక్షంగా ఉండేది. బీఆర్ఎస్ ను బలంగా ఢీకొట్టే స్థాయిలో బీజేపీ లేదనే వాదన ఉండేది. అప్పటి నాయకత్వ ఆందోళనల కంటే ఎక్కువగా ప్రకటనలకే పరిమితమైందనే విమర్శలు వచ్చేవి. బండి సంజయ్ 2020 మార్చిలో అధ్యక్షుడైన తర్వాత పార్టీలో భారీ మార్పులు వచ్చాయి. తనదైన 'హిందుత్వ' మార్క్ పాలిటిక్స్తో పార్టీ క్యాడర్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఆయన వాగ్ధాటి, ప్రత్యర్థులపై విమర్శలు పార్టీకి మాస్ ఇమేజ్ను తెచ్చిపెట్టాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర పాదయాత్ర బీజేపీని గ్రామ గ్రామానికి చేర్చింది. ప్రభుత్వంపై పోరాటాలకు ఇది ఒక వేదికగా నిలిచింది. దుబ్బాక ఉప ఎన్నికలో విజయం, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీజేపీ అనూహ్యంగా 48 సీట్లు గెలవడం, హుజూరాబాద్ విజయం ఆయన నాయకత్వంలోనే జరిగాయి. ప్రత్యర్థులపై పదునైన వాగ్బాణాలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై నిరసనలు, ఆందోళనలతో బీజేపీకి బండి సంజయ్ మంచి గుర్తింపు తెచ్చారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ స్టార్ క్యాంపెయినర్ గా పలువురు అభ్యర్థుల గెలుపులో ఆయన కీలకంగా వ్యవహరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేసి పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు.బండి సంజయ్ దూకుడు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఆయన నాయకత్వంలో జరిగిన 'ప్రజా సంగ్రామ యాత్ర' ద్వారా బీజేపీ గ్రామీణ స్థాయి వరకు వెళ్లగలిగింది. ఇది అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం పెరగడానికి పునాది వేసింది. ప్రధానంగా హిందుత్వ ఎజెండా చుట్టూ తిరగడం వల్ల, పాతబస్తీతో పాటు ఉత్తర తెలంగాణలో హిందూ ఓటర్లను తమవైపునకు తిప్పుకోగలిగారు. ఇది ముఖ్యంగా కరీంనగర్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లో బీజేపీకి బలాన్ని చేకూర్చింది. గతంతో పోలిస్తే బీజేపీ తన ఓట్ల శాతాన్ని గణనీయంగా పెంచుకుంది. కొన్ని చోట్ల త్రిముఖ పోటీ నెలకొనడానికి సంజయ్ చేసిన దూకుడు ప్రచారమే ప్రధాన కారణమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఎంపీగా ఆయన స్వయంగా కరీంనగర్ నుండి భారీ మెజారిటీతో గెలవడమే కాకుండా, స్టార్ క్యాంపెయినర్గా రాష్ట్రవ్యాప్తంగా తిరగడం వల్ల బీజేపీకి 8 ఎంపీ సీట్లు రావడంలో ఆయన పాత్ర ఉందని కమలనాథుల టాక్.



# స్టార్ క్యాంపెయినర్‌గా బండి సంజయ్











# కరీంనగర్ కార్పోరేషన్ పై కమలం జెండా




## కేంద్రమంత్రిగా బండి సంజయ్

తెలంగాణ నుంచి ఎనిమిది మంది ఎంపీ సీట్లు బీజేపీ గెలుచుకుంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ స్టార్ క్యాంపెయినర్ గా వ్యవహరించారు. కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి వరుసగా రెండోసారి ఆయన నెగ్గారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీ కేబినెట్లో బండి సంజయ్కు చోటు దక్కింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవిని అధిష్టానం ఆయనకు అప్పగించింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినప్పటికీ కేంద్ర మంత్రివర్గంలో సంజయ్ కు చోటు దక్కడంతో ఆయన వర్గీయుల్లో సంతోషం నెలకొంది.

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ను భారతీయ జనతాపార్టీ గెలుచుకోవడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కీలకంగా వ్యవహరించారు. కరీంనగర్ ఆయన సొంత నియోజకవర్గం కావడంతో ఇక్కడ పార్టీని గెలిపించడాన్ని ఆయన ఒక ప్రతిష్మాత్మక సవాలుగా తీసుకున్నారు. 2026 ఫిబ్రవరిలో జరిగిన కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బండి సంజయ్ నాయకత్వంలో బీజేపీ అద్భుత ప్రదర్శన చేసింది. మొత్తం 66 డివిజన్లలో బీజేపీ 30 స్థానాలను గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. అధికార కాంగ్రెస్ 14 సీట్లు, బిఆర్ఎస్ 9 సీట్లు సాధించగా.. ఆ రెండు పార్టీలను వెనక్కి నెట్టి బీజేపీ జెండా ఎగురవేయడంలో బండి సంజయ్ వ్యూహాలు ఫలించాయి. కేంద్ర మంత్రిగా జాతీయ స్థాయి బాధ్యతలు ఉన్నప్పటికీ కార్పొరేషన్ ఎన్నికల కోసం ఆయన స్వయంగా వీధి






వీధి తిరుగుతూ ప్రచారం చేశారు. డ్రైనేజీ, మంచినీటి సరఫరా, రోడ్ల వంటి స్థానిక సమస్యలను ఎత్తిచూపుతూ ప్రజలకు చేరువ య్యారు. ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా తన కార్పొరేటర్లను కాపాడుకోవడం, వారిలో ఆత్మవిశ్వాసం నింపడంలో ఆయన విజయవంతమ య్యారు. 2014లో కేవలం 2 డివిజన్లకే పరిమితమైన బీజేపీని, 2020 మున్సిపల్ ఎన్నికల్లో 13 స్థానాలకు చేర్చడంలో సంజయ్ కృషి మరువలేనిది. అప్పట్లో ఆయన ఎంపీగా గెలిచిన కొత్తలో హిందూత్వ నినాదంతో యువతను విపరీతంగా ఆకర్షించారు. ఆ ఊపునే 2026 ఎన్నికల వరకు కొనసాగించి పార్టీని మేయర్ పీఠానికి చేరువ చేశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం




పార్టీలు లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నాయని ఆయన చేసిన ఆరోపణలు ఓటర్లలో చర్చకు దారితీశాయి. 'హిందూ ఓట్ల ఏకీకరణ' మంత్రం కరీంనగర్ వంటి నగరంలో బీజేపీకి పెద్ద ఎత్తున కలిసి వచ్చింది.







# బండి సంజయ్ కోసం హైదరాబాద్ క్యాడర్ ఎదురుచూపులు

త్వరలోనే జీహెచ్ఎంసీ ( ప్రస్తుతం మూడు కార్పోరేషన్లుగా విభజిం చారు) ఎన్నికలు జరగనున్నాయి. జీహెచ్ఎంసీపై కాషాయజెండా ఎగురవేయాలనే టార్గెట్ తో బీజేపీ నాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ శ్రేణుల్లో ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. గత ఎన్నికల్లో అనూహ్య ఫలితాలతో జీహెచ్ఎంసీలో కాషాయ జెండాను రెపరెపలాడించడంలో బండి సంజయ్ కీలకపాత్ర పోషించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో పార్టీ శ్రేణు ల్లో జోష్ను మళ్ళీ తీసుకురావాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ క్రియాశీలక పాత్ర పోషించాలని హైదరా బాద్‌లోని పార్టీ కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో



ఉరకలెత్తించడంలో బండి సంజయ్ శైలి ప్రత్యేకం. ఆయన రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే గత జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో కేవలం 4 స్థానాలకే పరిమితమైన బిజెపిని ఏకంగా 48 స్థానాలకు చేర్చడంలో బండి కీలక పాత్ర పోషించాయని పార్టీ శ్రేణులు గుర్తు చేస్తున్నాయి. సంజయ్ అన్న వస్తేనే కేడర్‌లో ఉత్సాహం వస్తుంది. ప్రత్యర్థులపై ఆయన చేసే విమర్శలు, సవాళ్లు మాకు కొత్త శక్తిని ఇస్తాయి,'



అని పాతబస్తీకి చెందిన ఒక సీనియర్ కార్యకర్త వెంకట్ అన్నారు. బండి సంజయ్ గతంలో చేపట్టిన 'ప్రజా సంగ్రామ యాత్ర' పాతబస్తీపై ఆయన చేసిన వ్యాఖ్యలు హిందూ ఓటు బ్యాంకును ఏకీకృతం చేయడంలో విజయవంతమయ్యాయి. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉంది. బిఆర్ఎస్ తన ఉనికిని చాటుకోవాలని చూడటంతో.. త్రిముఖ పోటీని తట్టుకుని నిలబడాలంటే ఒక మాస్ లీడర్ అవసరమని బీజేపీ శ్రేణులు భావిస్తున్నాయి. అగ్రెసివ్ క్యాంపెయిన్ తో ప్రత్యర్థులకు బండి విసిరే సవాళ్లు స్వంత పార్టీ క్యాడర్ లో ఆత్మవిశ్వాసం నింపుతాయి. ఎన్నికల్లో రాజకీయంగా ఇది ప్రయోజనమని ఆ పార్టీ





భావిస్తోంది. గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజల సమస్యలపై పోరాడే తత్వం ఆయనకు ఉంది. నగరంలోని వివిధ నియోజకవర్గాల నేతలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఆయనకున్న చొరవ గతంలో నిరూపితమైంది. ప్రస్తుతం బండి



సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ, హైదరాబ్నా ఆయనకున్న పట్టును దృష్టిలో ఉంచుకుని, జీహెచ్ఎంసీ ఎన్నికల బాధ్యతలను ఆయనకు అప్పగించాలనే స్థానిక పార్టీ శ్రేణులు అధిష్టానాన్ని కోరుతున్నాయి.

అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405

